రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 236 సోమవారం 08-09-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

### స్థానిక సమరమే లక్ష్యం.. 15న కామారెడ్డిలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ


2లో

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై విజయోత్సవ వేడుక
- హాజరుకానున్న రాహుల్ గాంధీ, ఖర్గే, సీఎం సిద్ధరామయ్య

### రాహుల్ మాట వింటే దేశం నాశనమే..


2లో

- కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు
- శ్రీనగర్‌లో అశోక చక్రం ఫలకం ధ్వంసంపై రాజకీయ దుమారం
- రాహుల్ గాంధీ వల్లే దేశంలో అస్థిరత అంటూ గిరిరాజ్ సింగ్ ఆరోపణ

### కామారెడ్డిలో ఈ నెల 15న బిసి సభ నిర్వహించనున్నాం: మహేశ్ గౌడ్



2లో

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు
# స్పీకర్ నోటీసులు...

- రేవంత్ రెడ్డి కీలక సమావేశం
- సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన ఫిరాయింపు ఎమ్మెల్యేలు
- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు
- అనర్హత వేటుపై తదుపరి కార్యాచరణపై కీలక చర్చలు
- సమావేశానికి గైర్హాజరైన ఎమ్మెల్యే కడియం



తెలంగాణలో పార్టీఫిరాయింపుల వ్యవహారం మరోసారి వేడెక్కింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు అసెంబ్లీస్పీకర్ అనర్హత నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డివారితోప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆదివారం జరిగిన ఈ భేటీలో తదుపరి అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు.

బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. ఈ నోటీసులపై వివరణ ఇచ్చేందుకు తొలుత ఎమ్మెల్యేలు వారం రోజుల గడువు కోరారు. ఆ గడువు ముగియడంతో తదుపరి కార్యాచరణను నిర్ణయించుకునేందుకు వారంతా ముఖ్యమంత్రిని కలిశారు. అయితే, ఈ సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఇటీవల పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఈ పరిణామాలకు మరింత ప్రాధాన్యతను చేకూర్చింది. ఈ నేపథ్యంలో స్పీకర్ నోటీసులను న్యాయపరంగా ఎలా ఎదుర్కోవాలి, ఎలాంటి వివరణ ఇవ్వాలనే అంశాలపై ఈ సమావేశంలో ప్రధానంగా



### జపాన్ ప్రధాని షిగేరు ఇషిబా రాజీనామా

టోక్యో : జపాన్ ప్రధాని షిగేరు ఇషిబా తమ పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన తమ నిర్ణయాన్ని ఆదివారం ప్రకటించారు. జులైలో జరిగిన పార్లమెంటరీ ఎన్నికలలో అధికార లిబరల్ డెమోక్రాటిక్ పార్టీ (ఎల్‌డిపి) పరాజయం చెందింది. అప్పటి నుంచి కూడా ఆయనపై పార్టీ వర్గాల నుంచి ఒత్తిడి వస్తోంది. పరాజయానికి బాధ్యత వహించాలని పట్టుపడుతున్నారు. గత ఏడాది పుమియో కిషిదా రాజీనామా తరువాత జరిగిన అధికార పార్టీలో జరిగిన అంతర్గత ఎన్నికలలో విజయం సాధించి నేత అయిన ఇషిబా అక్టోబర్ నుంచి ఈ బాధ్యతలలో ఉన్నారు. అయితే జులైలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ ఓడింది. మైనార్టీ ప్రభుత్వం సాగుతోంది. ఈ దశలో అప్పటి నుంచి కూడా ఆయన రాజీనామాకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. ఉన్నట్టుండి పదవికి రాజీనామా చేస్తే రాజకీయ శూన్యత ఏర్పడుతుందని, దేశంలోనూ వెలుపల నుంచి కూడా తలెత్తిన కీలక సవాళ్లను తట్టుకోవడం కష్టం అవుతుందని చెపుతూ ఆయన జులై నుంచి కూడా రాజీనామాకు ససేమిరా అంటూ వచ్చారు. సోమవారమే పార్టీ కీలక భేటీ జరగాల్సి ఉంది. పార్టీ నాయకత్వానికి ముందస్తు ఎన్నికలు జరపాలా? లేదా ఆయనకు వ్యతిరేకంగా అవిశ్వాసం తీసుకురావాలా? అనేది ఈ భేటీలో నిర్ధారించాలని నిర్ణయించారు. అయితే ముందురోజే ఆయన తమ పదవికి

- మహారాష్ట్ర, రాజస్థాన్, కర్ణాటక, రాష్ట్రాల అక్రమ వలసల, తప్పుడు లెక్కల ఓట్ బ్యాంక్ తో పార్టీల ప్రతినిధులకు సవాల్ గా మరిన లంబాడాలు ఆరోపిస్తున్న ఆదివాసీ సంఘాల ఆరోపణ..
- రాజకీయ ప్రజాప్రతినిధుల్లారా,బహుజజన, మైనారిటీ ప్రజాలారా, ఈ క్రిమినల్ ట్రైబ్స్ నుండి అమాయక ఆదివాసీలను కాపాడండి అంటున్న విద్యా,ఉద్యోగ, నిరుద్యోగ ఆదివాసీ సంఘాలు.
- -1961 సంవత్సరలో 96 వేల ఉన్న లంబాడీల సంఖ్య, 1971 నాటికి లక్ష 32వేల పై చిలుకు, సమగ్ర కుటుంబ సర్వే సుమారు 36 లక్షల జనాభా సంఖ్యకు పెరుగడం అక్రమం, ఆశాస్త్రియం, అంటూ ఆరోపిస్తున్న ఆదివాసీలు..

## లంబాడాల పై ఎగసి పడుతున్న
# అదివాసీల ఆత్మగౌరవ మంటలు

" రాజకీయ ప్రజా ప్రతినిధులారా బహుజన మైనార్టీ మేధావులారా. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామికవాదుల్లారా. వివిధ పొరుగు రాష్ట్రాలైన రాజస్థాన్ మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల నుండి అక్రమ వలస వచ్చి సంఖ్యాబాలాన్ని ఇబ్బడి ముబ్బడిగా పెంచుకున్న లంబాడాల చెర నుండి అమాయకపు ఆదివాసీలను కాపాడాలని, ఆదివాసి విద్యా ఉద్యోగ సంఘాలు తరుపున ఆదివాసి 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ కోరారు"

2



దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
సోమవారం 08 సెప్టెంబర్ 2025

# లంబాల, బంజారా,సుగాలి ఎస్టీ హెూదాపై అగ్గి!

## సుప్రీంకోర్టు ఆదేశాలు, పెరుగుతున్న రాజకీయ వేడి!!

లంబాడీలు, బంజారా సుగాలి ఎస్టీ హెూదాపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తీవ్ర రాజకీయ చర్చకు దారితీస్తున్నాయి. లంబాడీలు ఎస్టీలేనా కాదా అని రెండు రాష్ట్ర ప్రభుత్వాలను అడగాలని సుప్రీంకోర్టు కోరిన నేపథ్యంలో, వలసవాద లంబాడీలు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన మాజీ ఎంపీ సోయం బాపూరావు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావులను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించాలని లంబాడీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఇది ఒకరకంగా ముఖ్యమంత్రిని బ్లాక్‌మెయిల్ చేయడమేనని ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

**అసలు వివాదం ఎక్కడ మొదలైంది?**

ఈ సమస్య కొత్తది కాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1976లో లంబాడీలను డీఎస్టీ (%ణవఅశ్రీఱటఱవస ుతీఱపవ%) తెగగా ఎస్టీల్లో చేర్చారు. విద్యాపరంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారనే కారణంతో వారి అభివృద్ధి కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, దీన్ని ఆసరాగా చేసుకొని మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో బీసీ, ఓసీలుగా ఉన్న వలస లంబాడీలు ఉమ్మడి రాష్ట్రానికి వచ్చి ఎస్టీ సర్టిఫికెట్లు పొందారని ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పుట్టిన వారికి మాత్రమే ఎస్టీ సర్టిఫికెట్ ఉండాలని, వలస వచ్చిన వారికి బీసీ సర్టిఫికెట్లు ఇవ్వాలని, కబ్జా చేసిన భూములను నిజమైన ఎస్టీలకు అప్పగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఎన్నో ఏళ్లుగా న్యాయ పోరాటం కొనసాగుతోంది.

ఆదివాసీల ప్రశ్నలు, లంబాడీలకు సవాళ్లు

సుప్రీంకోర్టు విచారణ నేపథ్యంలో ఆదివాసీ సంఘాలు అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. జనాభా వృద్ధిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, “1976లో మీ జనాభా ఎంత? ఇప్పుడు అది 20 లక్షలకు ఎలా పెరిగింది? ఒక్క లంబాడీ రోజుకు ఎంతమంది పిల్లలను కంటున్నాడు?” అని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ జనాభా పెరుగుదల వెనుక వలసలదే ప్రధాన పాత్ర అని వారి వాదన. అలాగే, 2000 నుంచి 2006 మధ్య ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వేల సంఖ్యలో కొత్త తండాలు ఏర్పడ్డాయని, అటవీ ప్రాంతాలను కబ్జా చేశారని ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. నిర్మల్ జిల్లా కుంటాల మండలంలో 50 కుటుంబాల ఎస్టీ సర్టిఫికెట్లను రద్దు చేసి, కేసులు నమోదు చేసిన సందర్భాలను వారు ఉదాహరణగా చూపుతున్నారు. ముధోల్ నియోజకవర్గంలో కూడా ఇలాంటివి దాదాపు 500 తండాలు ఏర్పడ్డాయని, వీరంతా బీసీలకు చెందిన వ్యక్తులని వారి వాదన.

విద్యా, భూముల్లో ఆధిపత్యం

ఆదివాసీ సంఘాల ఆరోపణల ప్రకారం, లంబాడీలు విద్య, ఉద్యోగాలు, సంక్షేమ పథకాల్లో ఆదివాసుల వాటాను దోచుకుంటున్నారు. విద్య పరంగా రిజర్వేషన్లను వినియోగించుకొని, సంక్షేమ పథకాలను చేజిక్కించుకుంటూ ఆదివాసులను అన్యాయం చేస్తున్నారని వారు వాదిస్తున్నారు. ఉద్యోగాల విషయానికి వస్తే, అటెండర్ స్థాయి నుండి ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల వరకు లంబాడీలే బలపడి, అక్రమాలకు పాల్పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. సర్పంచ్ స్థాయి నుండి కేంద్ర మంత్రుల వరకు కూడా లంబాడీ తెగకు చెందిన వారే ఉన్నారని, రాజకీయంగా వారు బలపడి ఆదివాసులకు దక్కాల్సిన న్యాయాన్ని అడ్డుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**బ్లాక్‌మెయిల్ రాజకీయాలు, ఆవేదన!**

సుప్రీంకోర్టు విచారణ జరుగుతున్న తరుణంలో, కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన నాయకులను పార్టీ నుంచి బహిష్కరించాలని కోరడం అన్యాయమని, ఇది సుప్రీంకోర్టును కూడా తప్పుదోవ పట్టించే ప్రయత్నమని వారు మండిపడుతున్నారు. ఆదివాసులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడవద్దని, లేదంటే తిరుగుబాటు తప్పదని హెచ్చరిస్తున్నారు. ఐటీడీఏ వంటి సంస్థలలో కూడా లంబాడీ తెగకు చెందిన అధికారులే ఉన్నారని, దీనివల్ల ఆదివాసీలకు న్యాయం జరగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను, ఉద్యోగాలను లంబాడీలు దోచుకున్నారని, అందుకే సుప్రీంకోర్టు ఈ సమస్యపై సమగ్ర దర్యాప్తు చేసి, అర్హత లేని వారికి ఎస్టీ హెూదాను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

నిజమేమిటో నిరూపించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే

లంబాడీ తెగకు చెందిన నాయకులు రాజకీయంగా బలంగా ఉన్నారని, దాదాపు 20 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకునే సత్తా వారికి ఉందని, ఈ బలంతోనే బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆదివాసీ సంఘాలు విమర్శిస్తున్నాయి. ఖానాపూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసిన సుమన్ రాథోడ్ ఎస్టీ కాదని హైకోర్టు స్పష్టంగా తీర్పు ఇవ్వడం, ఆమె ఎస్టీ సర్టిఫికెట్‌ను రద్దు చేయడం ఈ ఆరోపణలకు మరింత బలం చేకూరుస్తోంది. ఇలాంటి స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, తాము ఎస్టీలమని లంబాడీలు ఎలా చెప్పుకోగలుగుతున్నారు? దీనిపై ప్రభుత్వాలు నిజాలను వెల్లడించాల్సిందేనని ఆదివాసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికైనా రాజకీయాలను పక్కన పెట్టి, రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వాస్తవ నివేదికను సమర్పించాలని వారు ఆశిస్తున్నారు. సుప్రీంకోర్టు నిజాలను దర్యాప్తు చేసి, ఎవరు అభివృద్ధి చెందారు, ఎవరు వెనుకబడి ఉన్నారో తేల్చి, అర్హత లేని వారికి ఎస్టీ హెూదాను రద్దు చేయాలని వారు కోరుతున్నారు.



వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863

## చీఫ్ బిజినెస్ లీడర్ గా తానికొండ నాగేంద్ర రెడ్డి



తొలిసమయం కొత్తగూడెం, సెప్టెంబర్ 07 : టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో సేవలందిస్తున్న తానికొండ నాగేంద్ర రెడ్డి తక్కువ కాలంలోనే అసాధారణ ప్రతిభ కనబరిచి చీఫ్ బిజినెస్ లీడర్ (సీబీఎ) స్థాయికి ఎదిగారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మొదటి సీబీఏ గా నిలిచిన ఆయన, ఇంతకుముందు వేలాది నిరుద్యోగులకు శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించి, తరువాత టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్‌లో కెరీర్ ప్రారంభించి ఇన్సూరెన్స్ రంగంలో కూడా ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఇన్సూరెన్స్ ద్వారా వేల కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పిస్తున్నారు. కష్టపడి పనిచేసి నాయకత్వ నైపుణ్యాలను నిరూపించి, కస్టమర్ల విశ్వాసాన్ని గెలుచుకుని ఆయన నేడు ఈ ప్రతిష్టాత్మక ప్రమోషన్ సాధించారు. ఆయన విజయంపై కంపెనీ ఎంప్లాయీస్, తోటి లీడర్స్, అడ్వైజర్స్ త్వరలోనే పార్టనర్ కావాలని హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## ప్రజాకవి జయరాజు చే విరామ ఉపాధ్యాయులు పార్నంది రామయ్య కు ఆత్మీయ సన్మానం..

### జ్ఞానసమాజ నిర్మాణం కోసం పూర్తి కాలం పనిచెయ్యాలి

### ప్రజా కవి జయరాజ్



తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్7: ఇటీవల పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు వార్నంది రామయ్యకు ప్రజా కవి జయరాజ్ చే ఆత్మీయసన్మానం చేశారు ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ, నిరంతరం మహనీయులు ఫులే సావిత్రిబాయి పూలే, అంబేద్కర్ సిద్ధాంతాల బాటలో ప్రయాణం చేసిన పార్నంది రామయ్య ధన్యజీవి అన్నారు, మనిషికి జ్ఞాన సంపద అన్ని సంపదల కన్నా గొప్పది అన్నారు. జ్ఞానాన్ని ప్రేమిస్తూ జ్ఞానసమాజం కోసం పనిచేసిన వాళ్లదే చరిత్ర అన్నారు, విరమణ పొందిన పార్నంది రామయ్య పూర్తి కాలం సమాజ హిత కార్యక్రమాల్లో పాల్గొని స్ఫూర్తిదాయకంగా జీవించాలని కోరారు ఈ కార్యక్రమంలో జలగం వీరస్వామి పూట శ్రీనివాస్ కే వెంకన్న బ్రాహ్మణపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్రు అక్షరం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## మీలాద్ ఉన్ నబీ ర్యాలీని ఘనంగా నిర్వహించిన ముస్లిం సోదరుల



తొలి సమయం బెల్లంపల్లి సెప్టెంబర్ 07:బెల్లంపల్లి పట్టణంలో మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం సందర్భంగా మిలాద్ ఉన్ నబి ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ఈ ఊరేగింపులో ముస్లిం సోదరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఊరేగింపు విజయవంతంగా నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించిన బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్ ఎచ్ ఓ రూరల్ సీఐ లకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అలీ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో మత సామరస్య వాతావరణం నెలకొల్పుతూ, శాంతియుతంగా ఈ వేడుకలు ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## కొత్త సూగూర్ గ్రామంలో గణపతి లడ్డు 62 వేలకు దక్కించుకున్న గొడుగు రాజు.

తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 7వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పరిధిలో కొత్త సూగూర్ గ్రామంలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో వినాయక నవరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి శోభా యాత్రలో భాగంగా శనివారం ఆలయ ప్రాంగణంలో జరిగిన 5 కిలోల లడ్డు వేలం పాటలో గొడుగు శివన్న కుమారుడు గొడుగు రాజు 62 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు, ఆలయ కమిటీ వారు గణపతి లడ్డును పూజ అనంతరం ఐదు కేజీల లడ్డును గొడుగు రాజుకు అందజేశారు. శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, బంధువుల, అబిమానులు సమక్షంలో ఆయన గృహానికి తీసుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ యువకులు పెద్దలు, చిన్నలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయకుని లడ్డు వేలంపాటను విజయవంతం చేశారు.

## కొత్త సూగూర్ గ్రామంలో ఘనంగా వినాయకుని నిమజ్జనం.



తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 7వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పరిధిలోని కొత్త సూగూర్ గ్రామంలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో వినాయక చవితి నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. శోభాయాత్రలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, యువకులు పాల్గొని వినాయకుడిని జయజయధ్వానాలతో నిమజ్జనం చేశారు. డప్పుల వాయిద్యాలు, భక్తి గీతాలు, నృత్యాలతో గ్రామం అంతా పండుగ వాతావరణాన్ని తలపించింది. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని గణనాథునికి ఘనంగా వీడ్కోలు “ పలికారు. ఈ సందర్భంగా శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ – ప్రతీ ఏటా ఇలాగే పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ, గ్రామంలో ఐక్యతను పెంపొందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, కొత్త సూగూర్ గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పురుడు పోసిన 108 సిబ్బంది.. తల్లి బిడ్డ క్షేమం



తొలి సమయం ఇనుగుర్తి, సెప్టెంబర్ 07: పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళలకు పురుడు పోశారు 108 సిబ్బంది. మహబూబాబాద్ జిల్లా మండలం ఇనుగుర్తి, పెద్ద తండకు చెందిన నూనవత్ యాకమ్మ(36), నిండు గర్భవతి. ఆదివారం ఉదయం సమయంలో యాకమ్మకు పురిటి నొప్పులు వస్తుండడంతో సహాయం కోసం 108 అంబులెన్స్ కాల్ చేశారు. అంబులెన్స్ సిబ్బంది ఇంటికి చేరుకునే సమయంలో యాకమ్మకు పురిటి నొప్పులు ఎక్కువ అవ్వడంతో సిబ్బంది అంబులెన్స్ లోనే పురుడు పోశారు. ఆడపిల్లకు జన్మనిచ్చిన నూనవత్ యాకమ్మ ను మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా, తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు 108 సిబ్బంది తెలిపారు. పురిటి నొప్పులతో బాధపడుతున్న యాకమ్మను సరైన సమయంలో వైద్య సహాయం అందించిన అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి ప్రభాకర్, పైలెట్ వెంకన్న లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో ప్రశాంతంగా ఫారెస్ట్ రిక్రూట్మెంట్ పరీక్షలు..

### - డీఆర్వో వెంకటరావు



తొలి సమయం కాకినాడ సెప్టెంబర్ 7:ఆదివారం కాకినాడ జిల్లాలో నిర్వహించిన ఫారెస్ట్ రిక్రూట్మెంట్ ఆఫీసర్ల పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి, పరీక్షలు కన్వీనర్ జె.వెంకటరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఫారెస్ట్ రిక్రూట్మెంట్ పరీక్షలకు కాకినాడ జిల్లా వ్యాప్తంగా 26 కేంద్రాల్లో 18 వేల మంది అభ్యర్థులకు గాను 15,153 మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు.

ఆదివారం ఉదయం పూట జరిగిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ల పరీక్షలకు 15,447 మంది అభ్యర్థులకు 13,330 మంది హాజరయ్యారని ఆయన తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం జరిగిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పరీక్షకు 2283 మంది అభ్యర్థులకు గాను 1823 మంది హాజరయ్యారని డీఆర్వో వెంకటరావు తెలిపారు.

## శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడిగా భగవంతు యాదవ్

తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 7 పెబ్బేరు మండలంలోని శ్రీకృష్ణయాదవ సంఘం పెబ్బేరు మండల అధ్యక్షుడిగా %+ఎ% భగవంతు యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలో జరిగిన సమావేశంలో సంఘం కార్యవర్గం ఏకగ్రావంగా ఎన్నికైంది. ఉపాధ్యక్షులుగా జుర్రు గోవిందు యాదవ్, గుడిసె మహేష్ యాదవ్, పెద్ద కథలయ్య యాదవ్, చింతల రామకృష్ణ యాదవ్, జుర్రు వెంకటేష్ యాదవ్, బత్తుల బుచ్చన్న యాదవ్, ప్రధాన కార్యదర్శిగా- %దీజ% వెంకటేష్ యాదవ్, కోశాధికారిగా- మేకల ఎల్ల స్వామి, సహాయ కార్యదర్శులుగా- తొండ సురేష్, మేకల వెంకటస్వామి యాదవ్, తొండగట్టు యాదవ్, కురువ మల్లయ్య యాదవ్, ప్రచార కార్యదర్శిగా- తొండ రమేష్ యాదవ్, కార్యదర్శులుగా బత్తుల రాజు యాదవ్, అరికి చౌడయ్య యాదవ్, చింతల సురేష్ యాదవ్, అర్కి జంపన్న యాదవ్, మేకల రఘువీర్ యాదవ్, తొండ బీరయ్య యాదవ్, చింతల రాజా రమేష్ యాదవ్, బత్తుల ఆనంద్ యాదవ్, %ఖ% కురుమన్న యాదవ్, ప్రధాన పూజారిగా- పూజారి చంద్రయ్యను ఎన్నుకున్నారు.



## 12 వేలు కోట్ల డ్రగ్స్ పట్టివేత ఘటనపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి . వై . ఎఫ్.ఐ కమిటీ తీవ్ర ఆందోళన.



తొలి సమయం, భద్రాద్రి కొత్తగూడెంసెప్టెంబర్, 07.నగర శివార్లలో రూ.12 వేలు కోట్ల డ్రగ్స్ పట్టివేత ఘటనపై డివైఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. యువతను లక్ష్యంగా చేసుకొని ఈ విధమైన మాదకద్రవ్యాల రవాణా, విక్రయం జరుగుతుండటం సమాజ భవిష్యత్తుకే ముప్పు అని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విక్కి బాలరాజు , కాళంగి హరికృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ మేరకు కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి గ్రామం, పట్టణంలో డ్రగ్స్ మాఫియా రహస్యంగా పాదం మోపుతుండటం విచారకరమని ,రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు విభాగం కేవలం పట్టివేతలకే పరిమితం కాకుండా మూలాలను పూర్తిగా బహిర్గతం చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. డ్రగ్స్ సరఫరా శృంఖల వెనుక ఉన్న పెద్ద పెద్ద ముఠాలను వెలికి తీసి శాశ్వతంగా చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే యువతరాన్ని రక్షించడం అసాధ్యం అని అన్నారు.యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడే క్రమంలో విద్యాసంస్థలు, వసతిగృహాలు, కాలనీల్లో కఠిన నిఘా ఏర్పాటు చేయాలనీ , అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో మాదకద్రవ్యాలపై చైతన్యం పెంచే ప్రయత్నాలు చేయాలనీ అన్నారు.

డివైఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఈ ఘటనను ఖండిస్తూ, ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని గట్టిగా డిమాండ్ చేస్తోందనీ అన్నారూ.అలాగే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చట్టాలు అమలు చేయాలని కోరారు.

## స్థానిక ఎన్నికల్లో న్యూడెమోక్రసీని గెలిపించాలి

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ స్థానిక ఎన్నికలు జరుప దానికి బయపడుతోంది -ఆవునూరి మధు**




తొలి సమయ బయ్యారం సెప్టెంబర్ 7:రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించటం ద్వారా పేద ప్రజల హక్కుల రక్షణకు చేయూత నివ్వాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు ప్రజలకు పిలుపు నిచ్చారు.అల్లిగూడెంలో పార్టీ ఏజన్సీ గ్రామ ముఖ్యుల జనరల్ బాడీ బానోత్ నర్సిహ అధ్యక్షతన జరిగింది. ఈ జనరల్ బాడీకి ముఖ్య అథిగా ఆవునూరి మధు మాట్లాడుతూ..నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశంలో నియంతృత్వ ఫాసిస్టు విధానాలు అమలు జరుగుతున్నాయని అన్నారు కార్పోరేట్ వర్గాల ప్రయోజనాల కోసమే మోడీ ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు.రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ గత రెండు సంవత్సరాలుగా స్థానిక సంస్థల ఎన్నికలు జరపకుండా, వాయిదా వేస్తూ వస్తున్నదని, తద్వారా గ్రామాల అభివృద్ధి కుంటు పడిందని అన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని, అందుకే స్థానిక ఎన్నికలు జరపటానికి భయపడుతున్నదన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ప్రజల హక్కులు హరించబడుతున్నాయని,ప్రజల హక్కుల పరిరక్షణ కోసం విప్లవ పార్టీ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీని ఆదరించాలని అన్నారు.పార్టీ శ్రేణులు స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని మంచి విజయాలు సాధించాలని అన్నారు. ఈ జనరల్ బాడీలో పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, పార్టీ బయ్యారం మండల కార్యదర్శి మోకాళ్ళ మురళీ క్రిష్ణ, పార్టీ జిల్లా నాయకులు యాకన్న,పూనెం బిక్షంలు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు మాదంశెట్టి నాగేశ్వరరావు, మేకపోతుల నాగేశ్వరరావు, బానోత్ హెూలీ, భూక్యా రాము,శోభన్,గంగారపు బిక్షం,సూర్నపాక రాంబాబు, పూనెం లింగన్న,పూనెం వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి,చింతా క్రిష్ణ, భూక్యా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తన కారుకు రూ.8 లక్షల చలాన్... ఇది బీజేపీ పనే అన్న అఖిలేశ్ యాదవ్

సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. తన కాన్వాయ్‌లోని వాహనాలకు ఏకంగా రూ.8 లక్షల జరిమానా విధిస్తూ చలాన్ పంపారని, దీని వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని ఆయన ఆరోపించారు. ఇది పూర్తిగా బీజేపీ కక్ష సాధింపు చర్యేనని ఆయన పరోక్షంగా విమర్శించారు.ఈ విషయంపై అఖిలేశ్ మాట్లాడుతూ, "నిన్న నాకు కొన్ని పత్రాలు అందాయి. నా కారు అతివేగంగా ప్రయాణించినందుకు రూ.8 లక్షల జరిమానా చెల్లించాలని అందులో ఉంది. ప్రభుత్వానికి నిఘా కెమెరాలు ఉన్నాయి కాబట్టి నా వాహనం దొరికి ఉండవచ్చు. కానీ, ఈ మొత్తం వ్యవహారం వెనుక ఒక బీజేపీ నేత ఉన్నారని నేను బలంగా నమ్ముతున్నాను" అని అన్నారు.

# చట్టబద్ధత లేని లంబడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

**ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా లంబాడాలపై గళమెత్తిన ఆదివాసి విద్యార్థి సంఘాలు..**

**50 ఏళ్లగా వెనుకకు నెట్టారు**

**విప్లవ ఉద్యమకారులు మేధావులు ఆదివాసిల ఉద్యమ కారుల తో గొంతులు కలిపి సహకరించాలి అని కోరిన ఆదివాసీ విద్యార్థులు**

**ఏ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బట్ట వెంకటేశ్వర్లు**



తొలి సమయం డెస్క్ హైదరాబాద్ సెప్టెంబర్ 7 : ఆదివాసీ స్టూడెంట్ ఫోరం విద్యార్థులు ఉస్మానియా ఆర్ట్స్ కాలేజ్ వేదికగా ప్రెస్‌మీట్‌లో ఆదివారం తమ గళం విప్పారు . ఆదివాసీల హక్కుల కోసం తాము న్యాయపోరాటం చేస్తున్నామని నినదించారు ఈ పోరాటాన్ని తప్పుగా చూపే ప్రయత్నాలు మానుకోవాలని వారు కోరారు.

ఈ విషయాన్ని ఉద్దేశించి ఏఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి ఏ కమిటీ కానీ, ఆంత్రోపలాజికల్ సర్వే కానీ, చట్టసభలో సవరణ కానీ జరగలేదని నిప్పులు చేరిగారు చట్టబద్ధత లేని ఈ సామాజిక వర్గాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కుండ బద్దలు చేసారు . పలు విషయాలపై స్పష్టత ఇచ్చారు. 108 యాక్ట్ అనేది కేవలం ఏరియా రిమూవల్ రెస్ట్రిక్షన్ యాక్ట్ మాత్రమేనని అన్నారు, దీని ద్వారా లంబాడీలను మరియు మరి ఏ సామాజిక వర్గాలని కాని ఎస్టీ జాబితాలో చేర్చలేదని పేర్కొన్నారు అన్నారు. ఒక్కగానొక్క ఆదివాసీ మహిళ అంది ఒచ్చిన అవకాశం గా మంత్రి పదవిలో కొనసాగుతున్న సీతక్క ను తుల నడుతూ బెదిరిస్తున్నారు అన్నారు. రెచ్చగొట్టె మాటలు ఆదివాసీ లు ఎక్కడ మాట్లాడడం లేదని అన్నారు, కేవలం న్యాయ పోరాటానికి సిద్ధమయ్యామని అన్నారు. మాజీ ఎంపీ సీతారాం నాయక్ మాట్లాడుతూ లంబాడాలు తలుసుకుంటే ప్రభుత్వాలను కూల్చేస్తాం అని బెదిరించడం అవివేకం అన్నారు 50 ఏళ్లగా ఆదివాసీలం వెనుకకు నెట్టివేయబడ్డాము అన్నారు.మా న్యాయ పోరాటాన్ని తప్పు దోవ పట్టించాలి అని చూస్తున్నారు అన్నారు,మా భూములు ఉద్యోగాలు, రాజకీయప్రతినిద్యాన్ని కొల్లాగొడుతున్నారు అన్నారు. చివరకు మమ్ములను ఆదివాసీలు కాదు అనే స్థాయికి వచ్చారని అన్నారు. మా ఆస్తిత్వ మనుగడకే ప్రమాదంగా తయారు అయ్యారు అన్నారు

ఐ టి డి ఏ మొత్తం వాళ్లే నిండి పోయారు అన్నారు

తెలంగాణ ప్రజలు, విప్లవ ఉద్యమకారులు, మేధావులు అందరూ ఆదివాసీలకు మద్దతుగా నిలబడాలని, మా ఉద్యమానికి తమ గొంతులు కలిపి నిలబడాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ ఓయూ కమిటీ మరియు ఆదివాసీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగ - ఉపాధి అవకాశాలు ఎక్కడ.

**ఒక సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగ హామీ ఏమైంది.**

**మతోన్మాద ప్రభుత్వం పై యువత ఉద్యమించాలి**

**కోటి మంది మహిళాల ను క ోటీశ్వర్లు చేస్తానన్న హామీ ఏమైంది.**

**ప్రగతిశీల యువజన సంఘం పి . వై.ఎల్ రాష్ట్ర కమిటి సభ్యుడు మోతిలాల్.**






తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 07.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం పోలారం పంచాయతీ లోని బద్రు తండాలో ప్రగతిశీల యువజన సంఘం(పి వై ఎల్), ప్రగతిశీల మహిళా సంఘం(పి ఓ డబ్ల్యు)ఆధ్వర్యంలో"నిరుద్యోగ-యువత- మహిళా లు ఎదురుకుంటున్న సమస్య"అనే అంశం పై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు లో ప్రగతిశీల యువజన సంఘం(పి వై ఎల్)రాష్ట్ర కమిటీ సభ్యుడు మోతిలాల్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, పోలారం మాజీ సర్పంచ్ సొరట్, సి పి ఐ (ఎం. ఎల్)న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరావు మాట్లాడుతూ చదువుకున్న యువత కి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లో ప్రభుత్వాలు విఫలం అయినాయి అని,దేశంలో 15 కోట్ల మంది యువత ఉద్యోగం దొరకక నిరుద్యోగులు గా మిగిలిపోతున్నారని, ప్రభుత్వం ఆదాయం కోసం గ్రామాలలో విచ్చలావిడిగా బెల్ట్ శాప్ లకు అనుమతి ఇచ్చి నడిపిస్తుందని, ఎంతో భవిష్యత్తు ఉన్న యువత గంజాయి, డ్రగ్స్, హేరైన్ లాంటి మత్తు కు బానిస గా మారుతున్నారని ఆవేదన చెందినారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఏడాది లో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానన్న హామీ ఏమైంది అని,కోటి మంది మహిళాల లని కోటీశ్వర్లు చేస్తానని రేవంత్ రెడ్డి గారి హామీ ఏమైంది అని, రాష్ట్రం లో రేప్ లు, మానభంగాలు, వరకట్న వేధింపులు, గృహ హింస లు, సామూహిక అత్యాచారాలు రోజు రోజుకి ఎక్కువ అవుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, మద్యపానం వలన మహిళలు చిన్న వయసు లోనే వితంతు గా మారుతున్నారని వెంటనే ప్రభుత్వం వీటిని అరికట్టాలని, మహిళా లకు రక్షణ కల్పించాలని, ప్రభుత్వం 6 గారంటీలని అమలు చేయాలని, లేకుంటే ప్రగతిశీల యువజన - మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం పై తిరుగుబాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో న్యూడెమోక్రసీ మండల నాయకులు హార్జ్య, మంగ్య, హమాలీ యూనియన్ జిల్లా నాయకుడు పందిర్లపల్లి వీరన్న, పి వై ఎల్ మండల నాయకుడు బావుసింగ్,హనుమా, నరేష్, బద్రి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి జాతి ప్రయోజ నాలకోసం డిసెంబర్ 9 చలో రాజ్ భవన్ పిలుపు..

## ఖమ్మం పట్టణ ఆదివాసి ఉద్యోగులు...



తొలి సమయం ఖమ్మం సెప్టెంబర్ 7 : జాతి ప్రయోజనాల కోసం డిసెంబర్ 9 2025 తలపెట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమానికి ప్రతి ఆదివాసి బిడ్డ సంసిద్ధం కావాలని ఖమ్మం పట్టణ ఆదివాసి ఉద్యోగులు ఓ ప్రెస్ మీట్ ద్వారా తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లంబాడాలను ఎస్టి జాబితాలో కొనసాగించడం సరి కాదని న్యాయ పోరాటం చేస్తూ సుప్రీంకోర్టులో కేసు వేసిన ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పై లంబాడా ఉద్యోగి లక్ష్మణ్ నాయక్ అనుచిత వ్యాఖ్యలు కాండిస్తున్నాం అన్నారు సుప్రీంకోర్టు లో పోరాటం చేస్తున్న ఆధార్ సొసైటీ కి ప్రతి ఆదివాసి ఉద్యోగి బాధ్యత గా ఆర్థిక సహాయం చేసి మద్దతుగా నిలువాలి అన్నారు ఈ కార్యక్రమంలో చుంచు రామకృష్ణ, కుర్సం సీతారాములు, పెనుక స్వామి,వజ్జ రామారావు, పొడుగు సమ్మయ్య,పడిగ హైమావతి,పూనేం విజయ, పూనేం నాగేశ్వరరావు, పద్దం వెంగళరావు బట్టు శ్రీకాంత్,బందేపోయిన వెంకటేశ్వర్లు జజ్జర జానకి రాములు జజ్జర మమత లు పాల్గొన్నారు

## 12 వేలు కోట్ల డ్రగ్స్ పట్టివేత ఘటనపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి . వై . ఎఫ్.ఐ కమిటీ తీవ్ర ఆందోళన.

తొలి సమయం, భద్రాద్రి కొత్తగూడెంసెప్టెంబర్, 07.నగర శివార్లలో రూ.12 వేలు కోట్ల డ్రగ్స్ పట్టివేత ఘటనపై డివైఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. యువతను లక్ష్యంగా చేసుకొని ఈ విధమైన మాదకద్రవ్యాల రవాణా, విక్రయం జరుగుతుండటం సమాజ భవిష్యత్తుకే ముప్పు అని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విక్కి బాలరాజు , కాళంగి హరికృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ మేరకు కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి గ్రామం, పట్టణంలో డ్రగ్స్ మాఫియా రహస్యంగా పాదం మోపుతుండటం విచారకరమని ,రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు విభాగం కేవలం పట్టివేతలకే పరిమితం కాకుండా మూలాలను పూర్తిగా బహిర్గతం చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. డ్రగ్స్ సరఫరా శృంఖల వెనుక ఉన్న పెద్ద పెద్ద ముఠాలను వెలికి తీసి శాశ్వతంగా చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే యువతరాన్ని రక్షించడం అసాధ్యం అని అన్నారు.యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడే క్రమంలో విద్యాసంస్థలు, వసతిగృహాలు, కాలనీల్లో కఠిన నిఘా ఏర్పాటు చేయాలనీ , అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో మాదకద్రవ్యాలపై చైతన్యం పెంచే ప్రయత్నాలు చేయాలనీ అన్నారు.

డివైఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఈ ఘటనను ఖండిస్తూ, ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని గట్టిగా డిమాండ్ చేస్తోందనీ అన్నారూ.అలాగే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చట్టాలు అమలు చేయాలని కోరారు.

## ఏ క్షణంలో అయినా వెనుజువెలాపై అమెరికా దాడి!

కరేబియన్ సముద్రంలో ఒక్కసారిగా యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలున్న వెనుజువెలాను లక్ష్యంగా చేసుకుని అమెరికా తన సైనిక బలగాలను భారీ ఎత్తున మోహరించింది. అత్యాధునిక యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, ఫైటర్ జెట్‌లతో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టడంతో ఏ క్షణంలోనైనా వెనుజువెలాపై దాడి జరగవచ్చనే ఆందోళనలు అంతర్జాతీయంగా వ్యక్తమవుతున్నాయి. తన హయాంలో ఏడు యుద్ధాలను ఆపానని గొప్పగా చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇప్పుడు మరో దేశంపైకి సైన్యాన్ని నడిపిస్తుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.వెనుజువెలా నుంచి మాదకద్రవ్యాల ముఠాలు అమెరికాలోకి ప్రవేశిస్తున్నాయని, వాటిని అణిచివేసేందుకే ఈ సైనిక చర్య అని ట్రంప్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ డ్రగ్స్ మాఫియాతో వెనుజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోకు ప్రత్యక్ష సంబంధాలున్నాయని తీవ్ర ఆరోపణలు చేసింది. అంతటితో ఆగకుండా, మదురో ఆచూకీ తెలిపిన వారికి 50 మిలియన్ డాలర్ల (సుమారు రూ.430 కోట్లు) భారీ నజరానాను కూడా ప్రకటించింది. ఇటీవలే అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియా వేదికగా "మదురో ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి" అని నేరుగా హెచ్చరించడం గమనార్హం. మదురో ఎన్నికను తాము గుర్తించడం లేదని వైట్ హౌస్ స్పష్టం చేయడంతో, అమెరికా చర్యల వెనుక అసలు ఉద్దేశం వేరే ఉందన్న అనుమానాలు బలపడుతున్నాయి.

అయితే, అమెరికా వాదనలను అంతర్జాతీయ విశ్లేషకులు కొట్టిపారేస్తున్నారు. ఇది కేవలం డ్రగ్స్ మాఫియాపై పోరాటం కాదని, వెనుజువెలాలో ఉన్న అపారమైన చమురు నిక్షేపాలపై ఆధిపత్యం కోసమే అమెరికా ఈ వ్యూహం పన్నిందని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం వెనుజువెలా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుని, రాజకీయంగా అస్థిరంగా ఉంది.

# ఏ అంత్రపాలోజికల్ ఆధారాలు లేని లంబాడాలు అక్రమ ఎస్టీ జాబితా నుండి తొలి గించాలి..







**తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్**

**ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలి గించే వరకు న్యాయ పోరాటం లోబాగమైతమని పేర్కొన్న ఆదివాసీ సంఘాలు**

**ఏ ఎల్ ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డబ్బా గట్ల సుమన్**

తొలి సమయం, ఎటూరు నాగారం సెప్టెంబర్ 7: ఏ రకమైన ఆంత్రపాలోజికల్ ఆధారాలు లేని లంబాడాలు ఆదివాసీల ఆస్తిత్వనికే పెను సవాలుగా తయారు అయ్యారని ఆరోపంచారు, వారిని ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు జరిగే న్యాయపోరాటంలో సాగిపోతామని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ కరాకండిగా మాట్లాడారు. ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఏటూర్ నాగారం కొమురం భీం జంక్షన్ కేంద్ర సమీపం బి ఆర్ ఫంక్షన్ హాల్ లో లంబాడాలను ఎస్టీ హొదా నుండి తొలగింపు – సుప్రీంకోర్టులో నడుస్తున్న కేసు పై చర్చ మరియు ఐటీడీఏ పాలన వ్యవస్థ పై చర్చ లో భాగంగా ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో పోదెం కృష్ణ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమన్వయకర్తగా గట్ల సుమన్ ఉన్నారు.

ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మరియు వివిధ ఆదివాసి సంఘాల నాయకులు ఐక్య కార్యాచరణ గా ఏర్పడి మొదట కొమురం భీమ్ విగ్రహానికి పూల మాలవేసి ఉద్యమ నినాదాలు ఇచ్చారు. తర్వాత సభావేదిక ఫంక్షన్ హాల్ లో మాట్లాడుతూ.. ఎస్టీ జాబితా నుండి లంబాడాలను తొలగించే వరకు నిరవధిక పోరాటాలు కొనసాగించడానికి సంసిద్ధమయ్యామని అన్నారు,ప్రస్తుతం న్యాయ పోరాట రూపం కొన సాగుతుందని ఆ పోరాటానికి సంపూర్ణ మద్దతునిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో గుండబ్బ జాతీయ కో కన్వీనర్ పోడెం రత్నం, అడ్వకేట్ ఆరేం పాపారావు, మాడవి ఠాగూర్ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నేత ఊకె శంకర్ తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోడెం బాబు రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# జీఎస్టీ తగ్గింపు: నిత్యావసరాల ధరలు తగ్గుతాయా?




మనం రోజూ ఇంట్లో ఉపయోగించే వస్తువులు
హెయిర్ ఆయిల్
షాంపూ
టూత్‌పేస్ట్‌జి
టాయిలెట్ సోప్ బార్
టూత్ బ్రష్
షేవింగ్ క్రీమ్

ఉదాహరణకు, ఒక టూత్‌పేస్ట్ ధర ఇప్పటిదాకా జీఎస్టీతో కలిపి 100రూపాయలనుకుంటే, కొత్త రేట్ల అమలు తర్వాత దాని ధరను 13రూపాయలు తగ్గించాలి. అప్పుడు మాత్రమే జీఎస్టీ తగ్గింపు ప్రయోజనం వంద శాతం ప్రజలకు చేరుతుంది.కానీ మార్కెట్ ఆర్థిక వ్యవస్థలో అది అన్నిసార్లూ జరగదని ఆర్థికవేత్త వి.నాగప్పన్ అంటున్నారు."కంపెనీలు కూడా కొంత లాభాన్ని ఆశిస్తాయి. ఇలా ఆశించడం సహజం. ప్రభుత్వానికి ఇది తెలుసు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే, పన్నును 10 శాతం తగ్గిస్తే కంపెనీలు తమ లాభం కోసం ఆ మొత్తాన్ని తీసుకుంటాయా లేదా దానిని ఎనిమిది శాతం తగ్గించి రెండు శాతం లాభం తీసుకుంటాయా అన్నది. పన్ను తగ్గింపు లాభం చాలా మంది ప్రజలకు చేరే విధంగా ధరలు నిర్ణయించాలి. ప్రభుత్వం దానిని పర్యవేక్షించాలి. లేకపోతే, ప్రభుత్వ లక్ష్యం విఫలమవుతుంది" అని ఆయన అన్నారు.ఒకటి లేదా రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు పిల్లలు ఉన్న ఇంట్లో, నెలవారీ బడ్జెట్‌లో డైపర్‌ల కోసం భారీగా ఖర్చుపెట్టాల్సి ఉంటుంది. ప్రస్తుతం డైపర్‌లు సహా కొన్ని పిల్లల వస్తువులపై జీఎస్టీ తగ్గింది.

బేబీ ఫీడింగ్ బాటిళ్లు
నాప్కిన్లు
క్లినికల్ డైపర్లు

వీటిపై జీఎస్టీ 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు.

"ఆర్థికంగా బలహీన వర్గాల ప్రాథమిక అవసరాలను సాధారణంగా ప్రభుత్వం చూసుకుంటుంటుంది. ఎక్కువ డబ్బు సంపాదించే సంపన్న వర్గాల ప్రజలకు కూడా వారి దైనందిన జీవితంలో ఎలాంటి సమస్య ఉండదు. అధిక పన్నుల వల్ల ఎక్కువగా నష్టపోయేది మధ్యతరగతి ప్రజలే. నెల జీతం కోసం కష్టపడేవారే ఎక్కువగా ప్రభావితమవుతారు. జీఎస్టీలో మార్పులు వారికి కొంత ఊరటనిస్తాయి" అని ఆర్థికవేత్త నాగప్పన్ అంటున్నారు.సంవత్సరానికి 12 లక్షల 75 వేల రూపాయల వరకు ఆదాయం ఉన్నవారికి ఆదాయపు పన్ను మినహాయింపు (కొన్ని షరతులతో కూడిన), ఇప్పుడు ప్రకటించిన జీఎస్టీ పన్ను తగ్గింపు మధ్యతరగతికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన అంటున్నారు.

"సంవత్సరానికి సుమారు 12 లక్షల రూపాయలు సంపాదించే వ్యక్తికి ఆదాయపు పన్ను సవరణలతో కొంత శాతం, జీఎస్టీ తగ్గింపుతో 10 శాతం ఆదా చేసుకునే అవకాశం లభిస్తుంది. దీనివల్ల ప్రజలు ఎక్కువ ఖర్చు చేయడానికి వీలు కలుగుతుంది" అని వి. నాగప్పన్ అభిప్రాయపడ్డారు.

ఈ ఆర్థిక సంక్షోభం 'రాజకీయ-సామాజిక సంక్షోభం'గా మారనుందా
1 సెప్టెంబర్ 2020
కొత్త పన్ను విధానంతో వేతన జీవులకు లాభమేనా
15 ఆగస్టు 2020
నిజాయితీగా పన్ను చెల్లించేవారికి కొత్త ప్రయోజనాలు ఉంటాయన్న మోదీ
13 ఆగస్టు 2020
జీఎస్టీ, సుంకాలు, నిర్మలా సీతారామన్, ప్రధాని మోదీఫొటో సోర్స్,%+వీఎ ×ఝిస్త్రవం
%సున్నా శాతం జీఎస్టీ
జీఎస్టీ లేని ఆహార పదార్థాలు
ప్రాసెస్డ్ మిల్క్ (అల్ట్రా హై టెంపరేచర్ మిల్క్)
పనీర్‌జి
చపాతీ, రోటీ, పరాఠాతో పాటు అన్ని రకాల బ్రెడ్లు.

ఈ వస్తువులపై ఇప్పటివరకు ఉన్న 5 శాతం జీఎస్టీ తొలగించారు.జీఎస్టీ నుంచి మినహాయింపు పొందిన వస్తువులలో ఆరోగ్య బీమాను అత్యంత ముఖ్యమైనదిగా భావించాలి.ఇప్పటివరకు వ్యక్తిగత ఆరోగ్య బీమా, జీవిత బీమా 18 శాతం జీఎస్టీ పరిధిలోకి వచ్చేవి."గతంలో చాలా మంది దీనిని విమర్శించారు. ఇప్పుడు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పన్నును తొలగించడంపై ఏకాభిప్రాయంతో ఉండడం స్వాగతించదగినది. దీని వల్ల సంవత్సరానికి సగటున 30,000రూపాయల నుంచి 35,000 రూపాయల వరకు చెల్లించాల్సిన కుటుంబాలకు ప్రీమియం దాదాపు 4,000రూపాయల నుంచి 5,000 రూపాయల వరకు తగ్గుతుంది. ఇది ప్రజలు బీమా వైపు మొగ్గు చూపేలా చేస్తుంది" అని నాగప్పన్ తెలిపారు.

ఈ వస్తువులపై జీఎస్టీ రేటు 40 శాతం కానుంది. వీటిలో కొన్ని వస్తువులు ఇప్పటిదాకా 28 శాతం జీఎస్టీ పరిధిలో ఉన్నాయిఇలాంటి ప్రకటన ఉంటుందన్న వార్తలు రావడం మొదలైనప్పటి నుంచి.. అంటే గత

కొనసాగుతాయి. ఔషధాలను పూర్తిగా జీఎస్టీ నుంచి మినహాయిస్తే, తయారీదారులు లేదా డీలర్లు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను క్లెయిమ్ చేయలేరు.దీనివల్ల వారిపై పన్ను భారం, ఉత్పత్తి వ్యయం పెరిగిపోతుంది. ఈ భారం, అధిక ధరల రూపంలో వినియోగదారులు, రోగులపై పడవచ్చు.దిల్లీలో 35 ఏళ్లుగా చార్టర్డ్ అకౌంటెంట్‌గా పనిచేస్తోన్న, ఆర్థికవేత్త డీకే మిశ్రా ఈ అంశం గురించి బీబీసీతో మాట్లాడారు.

"కొత్త జీఎస్టీ రేట్లలో కొన్ని వైద్య పరికరాలు, సర్జికల్ పరికరాలు, కళ్లద్దాలు వంటి వాటిని తక్కువ ధరలకు లభించేలా చేయాలని ప్రయత్నించారు. రోజువారీగా అవసరమయ్యే ఈ వైద్య సామగ్రిని చౌకగా లభించేలా చేయడంతో ప్రజలకు ఉపశమనం లభిస్తుంది" అని అన్నారు.కు ఇంజిన్ సామర్థ్యం, 4000 ఎంఎం వరకు పొడవు ఉన్న కార్లు.అలాగే, 1500 సీసీ వరకు ఇంజిన్ సామర్థ్యం, 4000 ఎంఎం వరకు పొడవు ఉన్న డీజిల్ కార్లను ఈ విభాగంలోనే చేర్చారు.ప్రస్తుతం మధ్యస్థ-పెద్ద కార్లపై 28% జీఎస్టీతో పాటు 17-22% వరకు కాంపెన్సేషన్ సెస్ విధిస్తున్నారు. అంటే ఓవరాల్‌గా పన్ను 45-50%కి చేరుతుంది.ఇప్పుడు, 1500 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం లేదా 4000 ఎంఎం కంటే ఎక్కువ పొడవు ఉన్న అన్ని మధ్యస్థ, పెద్ద కార్లపై 40% జీఎస్టీ రేటు వర్తిస్తుంది.అంతేకాకుండా యుటిలిటీ వాహనాల కేటగిరీలోకి వచ్చే అన్ని మోటార్ వాహనాలకు సెస్ లేకుండా 40 శాతం జీఎస్టీ వర్తిస్తుంది. అంటే స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్ (ఎస్‌యూవీ), మల్టీ యుటిలిటీ వెహికల్ (ఎమ్‌యూవీ), మల్టీ-పర్పస్ వెహికల్ (ఎమ్‌పీవీ) లేదా క్రాస్-ఓవర్ యుటిలిటీ వెహికల్ (ఎక్స్‌యూవీ) వంటి 1500 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం, 4000 ఎంఎం కంటే ఎక్కువ పొడవు, 170 ఎంఎం లేదా అంతకంటే ఎక్కువ గ్రౌండ్ క్లియరెన్స్ ఉన్న వాహనాలు ఈ కేటగిరీలోకి వస్తాయి."రేషనలైజేషన్‌లో భాగంగా చిన్న, పెద్ద కార్ల పన్ను శ్లాబుల్లో మార్పులు చేశారు. సాధారణంగా చిన్న కార్లు, మధ్యతరగతి ప్రజలకు అవసరంగా మారాయి. చిన్న కార్లను చౌకగా అందిస్తే, ఆ మేరకు ఆదా అయిన డబ్బును ప్రజలు ఇతర వినియోగ

ఇదే సూత్రాన్ని 'ఆల్కహాల్ రహిత పానీయాల'కు వర్తింపచేశారు.కానీ, ఫ్రూట్ డ్రింక్స్ లేదా పండ్ల రసాలతో కూడిన కార్బోనేటెడ్ పానీయాలపై జీఎస్టీ రేటు పెంచారు.వీటిపై జీఎస్టీతో పాటు కాంపెన్సేషన్ సెస్ కూడా ఉండేది. ఇప్పుడు దాన్ని రద్దు చేసి, పన్ను భారం ముందులాగే ఉండేలా పన్ను రేటును పెంచారు. 'జీఎస్టీ వ్యవస్థను తార్కికంగా చేయడానికి సెస్‌ను రద్దు చేశారు. కొత్త రేట్ల వల్ల సుమారు 48 వేల కోట్ల రూపాయల రాబడి నష్టం జరుగుతుందని అంచనా వేశారు. ప్రత్యేక రేట్లు విధించడం ద్వారా దీన్ని పూడ్చే ప్రయత్నం చేశారు" అని మిశ్రా అని అన్నారు. రేట్లను తార్కికంగా మార్చడానికి ముందు ప్యాకేజీ చేయని, లేబుల్ లేని పనీర్‌పై ఇదివరకు సున్నా పన్ను రేటు వర్తించేది.అందుకే ప్యాకేజ్ చేసిన, లేబుల్ ఉన్న పనీర్‌కు మాత్రమే మార్పులు వర్తింపచేశారు. దేశీయ చీజ్ పరిశ్రమలో పనీర్ ఒక భాగం. ఎక్కువగా చిన్న స్థాయిలోనే పనీర్‌ను తయారు చేస్తారు.దేశీయ చీజ్ పరిశ్రమను ప్రోత్సహించడానికి ఈ చర్య తీసుకున్నారు.స్ప్రింక్లర్లు, బిందు సేద్యం వ్యవస్థలు, వ్యవసాయం, ఉద్యానవనం మొదలైన వాటిలో నేలను సిద్ధం చేయడానికి లేదా సాగు చేయడానికి ఉపయోగించే యంత్రాలు, లాన్ లేదా క్రీడా మైదాన రోలర్లు, కోత, నూర్పిడి యంత్రాలు, గడ్డి కోసే యంత్రాలపై జీఎస్టీ రేట్లను 12% నుంచి 5%కి తగ్గించారు.

ఇతర వ్యవసాయం, ఉద్యానవనం, అటవీశాస్త్రం, పౌల్ట్రీ పెంపకం, తేనెటీగల పెంపకం యంత్రాలు, కంపోస్టింగ్ యంత్రాలు మొదలైన వాటిపై ఇంతకు ముందు ఉన్న 12% జీఎస్టీ రేట్లను 5%కి తగ్గించారు.రైతులకు ఉపశమనం కల్పించేటప్పుడు దేశీయ తయారీ రంగంపై ప్రతికూల ప్రభావం పడకుండా చూడటం కూడా ముఖ్యం.జీఎస్టీ నుంచి వీటికి మినహాయింపు ఇస్తే, ఈ వస్తువుల తయారీదారులు, డీలర్లు ముడిసరుకుపై చెల్లించిన జీఎస్టీపై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను క్లెయిమ్ చేయలేరు. దీని భారం చివరికి వినియోగదారులపై పడుతుంది.లిక్విడ్ సోప్, బార్ సోప్ మధ్య తేడాను గుర్తించారు. టాయిలెట్ సోప్ బార్‌పై కొత్త జీఎస్టీ రేటును 5%గా నిర్ణయించారు.




# ఆదమరిస్తే అలర్జీ!



అలర్జీ.. ఎప్పుడో ఒకప్పుడు, ఎవరో ఒకరిని ఇబ్బందిపెట్టే సమస్యే. బయటికి వెళ్లినప్పుడు కొందరికి దురద, దద్దుర్లు లాంటివి వస్తుంటాయి. మరికొందరిని అకారణంగానూ వేధిస్తుంటాయి. కాబట్టే, చికిత్స కోసం వైద్యుడి దగ్గరికి వెళ్లినప్పుడు.. ఏం న్నారన్నది ఆరా తీస్తారు. మీరు తీసుకున్న ఆహారంలోని ఏదో ఒక పదార్థం మీ శరీరానికి పడకపోయి ఉండొచ్చనే అంచనాకు వస్తారు. ఇలా, పడని పదార్థాలు లేదా మూలకాలు వివిధ అవయవాలలోకి ప్రవేశించినప్పుడు.. నిరసనగా మన శరీరం చూపించే ప్రతి చర్యనే అలర్జీ అంటారు. కొందరికి పుట్టుకతో అలర్జీలు వస్తాయి. అసలు అలర్జీలకు కారణాలేంటి? ఎన్ని రకాలు? వాటి లక్షణాలేంటి? .. ఈ వారం 'ఊపిరి'లో తెలుసుకుందాం.మన శరీర తత్వానికి సరిపడని పదార్థాలు తిన్నా, తాగినా, పీల్చినా, తాకినా.. మనకు సరిపోని ప్రాంతంలో ఎక్కువసేపు గడిపినా.. అలర్జీ రావచ్చు. కొన్ని పుష్పాల పుప్పొడి, ఫంగస్ కూడా కొందరికి ఇబ్బంది కలిగిస్తాయి. నూటికి 35శాతం మందిలో.. ఈ పడని పదార్థాలు శరీరంలోకి వెళ్లి మలమూత్ర విసర్జన ద్వారా బయటికి రాకుండా.. రక్తంలో కలిసిపోతాయి. దీనివల్ల శరీరం లోపల గాయాలు, పుండ్లు ఏర్పడతాయి. వైద్య పరిభాషలో ఇదే.. అలర్జీ. ఈ మార్పు అవయవంలోని ఏ భాగంలో ఏర్పడితే.. ఆ భాగం తీవ్రంగా ప్రభావితం అవుతుంది. ఊపిరితిత్తుల్లోకి పోతే దగ్గు, చర్మంపై సోకితే దురద, ముక్కులోకి దూరితే తుమ్ములు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి.

**అలర్జిక్ మార్చ్, అటోపిక్ మార్చ్ ..**

తల్లిదండ్రుల్లో ఏ ఒక్కరికి ఈ సమస్య ఉన్నా పుట్టబోయే బిడ్డకు అలర్జీ వచ్చే ఆస్కారం 50 శాతం వరకూ ఉంది. ఇద్దరికీ ఉంటే 70 శాతం మేర ఉంటుంది. అలా పుట్టిన పిల్లలు ఐదు నుంచి పదేండ్ల లోపు కానీ, పదిహేను నుంచి ఇరవై ఏండ్ల లోపు కానీ.. అలర్జీలకు గురికావచ్చు. వీటినే 'చైల్డ్‌హుడ్ అలర్జీస్' అంటారు. కొంతమందికి బాల్యంలో ఎలాంటి అలర్జీలు లేకపోయినా.. 40 నుంచి 60 ఏండ్ల వయసులో బయట పడవచ్చు. చిన్నప్పుడే బిడ్డలో అలర్జీ లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేస్తారు కొందరు. సరైన చికిత్స అందించకుండా తాత్కాలిక ఉపశమనం కోసం మందులు, ఇన్‌హేలర్స్ వాడితే.. పెద్దగా లాభం ఉండదు. అంతేకాదు, అలర్జీ తాలూకు గాయం ఒక అవయవం నుంచి మరో అవయవానికి వ్యాపిస్తుంది. కొన్ని రోజుల తరువాత సైనసైటిస్‌గా స్థిరపడే ఆస్కారం ఉంది. ఇలా ఒక అవయవం నుంచి మరో అవయవానికి అలర్జీ మారడాన్ని 'అలర్జిక్ మార్చ్ లేదా అటోపిక్ మార్చ్' అంటారు.

**7 నుంచి 9 రకాలు**

ఆయా అవయవాలపై చూపే ప్రభావం ఆధారంగా అలర్జీలు ఏడు నుంచి తొమ్మిది రకాలు. అందులోనూ ఎక్కువగా కనిపించేవి ఐదు రకాల అలర్జీలే. ఆ లక్షణాలను గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే సరిపోతుంది. నిర్లక్ష్యం

ఎవరికైనా పరీక్షలు చేయవచ్చు.

2. ఫాడియో టాప్ బ్లడ్ మెథడ్%ూ%.దీని ద్వారా కూడా అలర్జీ నిర్ధారణ చేయవచ్చు. సుమారు 180 రకాల అలర్జన్స్, 100 ఆహార పదార్థాలు, 80

ఉండిపోవడం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చి.. మొదట పచ్చని చీముగా, తరువాత చిక్కటి చీముగా మారి జిగురులా ఉండిపోతుంది.

**లక్షణాలు**

అప్పటికీ చికిత్స తీసుకోకపోతే అనాఫలాక్సిస్ అనే ప్రాణాంతకమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది.

అనాఫలాక్సిస్ తీవ్రమైన అలర్జీ.

ఐదు నిమిషాల్లోపు చికిత్స అందకపోతే రోగి మృత్యువాత పడవచ్చు. ఇది నూటికి 1-2శాతం మందికి ఉండే అవకాశం ఉంది. సాధారణ అలర్జీలను నిర్లక్ష్యం చేస్తే కనుక.. అవి తీవ్ర రూపం ధరించి అనాఫలాక్సిస్ దశకు చేరుకునే ఆస్కారం ఎక్కువ. అంతవరకూ రాకుండా జాగ్రత్తపడాలి. నిపుణు లైన వైద్యులను సంప్రదించాలి.

**5. అలర్జిక్ కోలైటిస్**

పేగుల్లో అలర్జీ కేంద్రీకృతం కావడం వల్ల అలర్జిక్ కొలైటిస్ ఏర్పడుతుంది.

**లక్షణాలు**

తీవ్రమైన కడుపు నొప్పి.

తిన్న వెంటనే కడుపు నొప్పి.

కడుపు ఉబ్బరం

ఆకలి మంద గించిపోవడం.

..ఇలాంటి వ్యాధులను ఎండోస్కోపి పరీక్ష ద్వారా కూడా మనం గుర్తించలేం.

**ప్రధాన కారకాలు..**

హౌజ్ డస్ట్ మైట్ కంటికి కనపడని 8 కాళ్ల సూక్ష్మక్రిమి..70 నుంచి 80శాతం మందికి అలర్జీలు రావడానికి ఇదే కారణం. పార్థీనియం-వయ్యారి భామ మొక్క పుప్పొడి సుమారు 50-60 శాతం అలర్జీలకు మూలం.

బొద్దింకలు-బొద్దింకల విసర్జన వలన 30-40శాతం ఆస్తమా రోగులు అలర్జిక్ రైనైటిస్ వంటి రుగ్మతలకు గురయ్యే అవకాశం ఉంది. ఆల్టర్‌నేరియా-ఇది ఫంగస్ జాతికి చెందినది. సుమారు 50 నుంచి 60 శాతం అలర్జీలు దీనివల్ల వచ్చే అవకాశం ఉంటుంది.

**చికిత్స విధానం**

అలర్జన్స్ స్పెసిఫిక్ సబ్‌లింగ్వల్ ఇమ్యునో థెరపీ ఐదేండ్ల లోపు నుంచి ఎనభై ఏండ్ల వారికి అలర్జీ నిర్ధారణ ఆధారంగా నాలుక కింద రెండు చుక్కలు వేసి.. రెండేండ్ల వరకు చికిత్స అందిస్తే 50-60శాతం అలర్జీలు తగ్గే అవకాశం ఉంది.

**యాంటీ ఐజీఈ థెరపీ**

ఆస్తమా తీవ్రంగా ఉన్నవారికి లేదా అలర్జిక్ రైనైటిస్, అలర్జిక్ అర్టికేరియా

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101